ఉన్నంతలో చదువుకుని... ఉన్నతమైన మార్కులు సాధించి..

ఆదర్శంగా నిలుస్తున్న ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు

పదో తరగతి ఫలితాల్లో కూకట్‌పల్లి జోన్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సత్తాచాటారు. సర్కారు బడిలో చదివే విద్యార్థులు ఎవరికీ తీసిపోరని నిరూపించారు. కార్పొరేట్ విద్యాసంస్థల్లో చదివితేనే మంచి మార్కులు వస్తాయనే భావనను పటాపంచలు చేశారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ఉత్తమ ఫలితాలు సాధించారు. దీంతో విద్యార్థుల తల్లిదండ్రుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఉన్నంతలో చదువుకుని ఉన్నత మైన మార్కులు సాధించారని సంతోషం వ్యక్తం చేస్తున్నారు. స్థానికుల నుంచి విద్యార్థులకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.



మణిదీప్ తివారీ, 9.8 జీపీఏ | బి. నితిన్, 9.7 జీపీఏ | లక్ష్మీ నవ్యశ్రీ 9.7 జీపీఏ | ఇ.లిఖిత్ కుమార్, 9.5 జీపీఏ | సి. వైష్ణవి 8.7జీపీఏ | జ్యోతిక 9.5 జీపీఏ | రుషిత, 8.8 జీపీఏ | దిలీప్, 8.8 జీపీఏ

కూకట్‌పల్లి: పదో తరగతి ఫలితాలలో కూకట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చారు. పాఠశాల నుంచి 166 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు హాజరు కాగా 136 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. మొత్తంగా చూస్తే 82 శాతం ఉత్తీర్ణత సాధించారు. అందులో 9 పైన జీపీఏ సాధించిన విద్యార్థులు 9 మంది ఉన్నారు. మణిదీప్ తివారీ 9.8, బి. నితిన్ 9.7, లక్ష్మీ నవ్యశ్రీ 9.7, ఇ. లిఖిత్ కుమార్ 9.5, నాగ నందిని 9.3, మధుళిక 9.3, యశశ్విని 9.0, సందీప్, 9.0, ధనుష్ 9.0 జీపీఏ సాధించిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు సాధించిన ఫలితాల పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు గురాచారి, సీనియర్ ఉపాధ్యాయులు నరేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ ఉత్తీర్ణులైన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

బబ్బుగూడ ప్రభుత్వ పాఠశాలలో 77శాతం ఉత్తీర్ణత

మోతీనగర్: మూసాపేట డివిజన్ బబ్బుగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం విడుదలైన పదో తరగతి పరీక్షల ఫలితాల్లో 47 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. అందులో 36 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఈ సందర్భంగా ఓ విద్యార్థికి 9.7 జీపీఏ, మరో ఇద్దరికి 9.0 జీపీఏ వచ్చింది. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆకుల దేవి మాట్లాడుతూ... తమ పాఠశాలలో ఎక్కువ శాతం నిరుపేద విద్యార్థులే చదువుతున్నారని తెలిపారు. ప్రత్యేక తరగతులతో పాటు సాధారణ తరగతులు నిర్వహించడంతోనే సుమారు 77శాతం ఉత్తీర్ణత సాధించామని పేర్కొన్నారు.

బాలికల పాఠశాలలో 76.3శాతం ఉత్తీర్ణత

మూసాపేట: మూసాపేటలోని మున్సిపల్ కార్యాలయం సమీపంలో ఉన్న ప్రభుత్వ బాలికల పాఠశాలలో 148 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 113 మంది ఉత్తీర్ణులు అయ్యారు. 76.3 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఏ యామిని 9.23 జీపీఏ, జె. లిఖిత 9.2, నీరజ 9.0, నిఖిత 9.0, ఎం. మనీషా 8.8 జీపీఏ మార్కులు సాధించారు.

ఎల్లమ్మబండ జెడ్పీహెచ్ఎస్‌లో 67 శాతం ఉత్తీర్ణత..

ఆల్విన్‌కాలనీ: పదో తరగతి పరీక్షల ఫలితాల్లో ఎల్లమ్మబండలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు మంచి ప్రతిభ కనబర్చారు. ఈ పాఠశాలలో మొత్తం 61 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 41 మంది ఉత్తీర్ణులయ్యారు. ఈ పాఠశాల 67శాతం ఉత్తీర్ణత సాధించింది. విద్యార్థులు 12, విద్యార్థినులు 29 మంది ఉత్తీర్ణులయ్యారు. వీరిలో ఎం. జ్యోతిక 9.5 జీపీఏ, సి. వైష్ణవి 8.7జీపీఏ, ఎం. మమత 8.3 జీపీఏ సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

మూసాపేట బాలుర పాఠశాలలో 59.4 శాతం ఉత్తీర్ణత

మూసాపేట: మూసాపేటలోని బాలుర ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి చదివే విద్యార్థులు తమ ప్రతిభచాటి అత్యుత్తమ మార్కులు సాధించారు. పాఠశాలలో 9.7 జీపీఏ ఇద్దరు విద్యార్థులు సాధించారు. పాఠశాలలో 69 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. అందులో 41 మంది ఉత్తీర్ణులు అయ్యారు. మొత్తం 59.4 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఎస్ భరత్ కుమార్ 9.7 జీపీఏ, కె. నందకిషోర్ 9.7 జీపీఏ సాధించారు.

బాలానగర్ జెడ్పీహెచ్ఎస్‌లో 79.2శాతం ఉత్తీర్ణత

బాలానగర్: పదో తరగతి పరీక్షా ఫలితాల్లో బాలానగర్ జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు విజయ దుందుభి మోగించారు. 77 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా అందులో 61 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు అయ్యారు. దిలీప్ 8.8, రుషిత 8.8జీపీఏ సాధించారు. అయితే దిలీప్‌కు తండ్రి లేడు, తల్లి ఆయాగా పని చేస్తూ చదివించింది. కాగా రుషిత తల్లిదండ్రులు వాచ్‌మెన్‌గా పనిచేస్తున్నారు. తమ పిల్లలు ప్రభుత్వ పాఠశాలలో చదివి మంచి మార్కులు సాధించటంతో వారి కుటుంబాల్లో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

ఆర్కిటెక్ట్ అవుతా...



ప్రభుత్వ పాఠశాలలో 9.7 జీపీఏ సాధించటం ఎంతో సంతోషించదగ్గ విషయం. ఇంత మంచి ఫలితాలు సాధించటానికి నా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ప్రోత్సాహం ఎంతో ఉంది. ఇదే ఉత్సాహంతో ఉన్నత చదువులోనూ చూపిస్తాను. ఆర్కిటెక్ట్ అయ్యి జీవితంలో స్థిరపడాలన్నది నా ఆశయం.

– సి.హాసిని, 9.7 జీపీఏ

ప్రైవేట్‌కు దీటుగా బోధన



కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా మా టీచర్లు బోధిస్తున్నారు. దానికి నిదర్శనం నాకు వచ్చిన మార్కులే. నిరుపేద కుటుంబంలో పుట్టినప్పటికీ శ్రద్ధగా చదుకున్నా. ఉన్నత చదువులు చదివి భవిష్యత్‌లో ఉన్నతమైన స్థానంలో స్థిరపడతాను.

– కె. భాగ్యరేఖ, 9.0 జీపీఏ

సీఏ అవుతా..



తండ్రి లేకపోవటంతో అమ్మే కష్టపడి చదివిస్తోంది. హెచ్‌పీ రోడ్డులో అద్దె ఇంట్లో ఉంటూ ప్రైవేట్ కంపెనీలో అమ్మ పనిచేస్తుంది. సీఏ చదివి మా అమ్మను మంచిగా చూసుకుంటాను.

– ఎస్. భరత్‌కుమార్, 9.7 జీపీఏ

మ్యూజిక్ డైరెక్టర్ అవుతా..



మూసాపేట జనతానగర్‌లో ఉంటున్నాం. మా నాన్న ప్రైవేట్ కంపెనీలో డ్రైవర్‌గా చేస్తూ మమ్మల్ని చదివిస్తున్నారు. ఎప్పటికైనా మ్యూజిక్ డైరెక్టర్ అయి మా కుటుంబాన్ని మంచిగా చూసుకుంటాను.

-కె. నందకిషోర్, 9.7 జీపీఏ

ఎంతో గర్వంగా ఉంది



ప్రభుత్వ పాఠశాల అనగానే ఒక చులకన అభిప్రాయం ఉంటుంది. కానీ నేను మాత్రం ప్రభుత్వ పాఠశాలలోనే చదివి 9.0 జీపీఏ సాధించాను. ఎంతో గర్వంగా ఉంది. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సహించడంతోనే ఇది సాధ్యమైంది.

– ఎస్. కావ్యశ్రీ, 9.0 జీపీఏ

'గీతాంజలి' విద్యార్థుల విజయ దుందుభి



10/10 జీపీఏ సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న కరస్పాండెంట్ రవిబాబు

కూకట్‌పల్లి: పదో తరగతి పరీక్షా ఫలితాల్లో కేపీహెచ్‌బీలోని గీతాంజలి మోడల్ హైస్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ముగ్గురు విద్యార్థులు అక్షయ పాల్, నందిని, సిర్విన్‌షాలు 10/10జీపీఏ సాధించారు. వీరిని పాఠశాల కరస్పాండెంట్ రవిబాబు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

మేడే వాల్ పోస్టర్ ఆవిష్కరణ

మోతీనగర్: కార్మికుల హక్కులను కాలరాస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.వెంకటేష్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మేడే వాల్‌పోస్టర్‌ని ఆవిష్కరించి మాట్లాడారు. కార్మికులకు 8 గంటల పనిదినాలు కల్పించాలన్నారు. ప్రతి కార్మికుడికి ఎస్‌ఐపీ పథకాలు అందేలా కృషి చేయాలని సూచించారు. లోక్‌సత్తా పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గ అధ్యక్షుడు సీహెచ్. వంశీ ప్రసాద్‌గౌడ్ మాట్లాడుతూ.. కార్మికులకు కనీస వసతులు కల్పించటంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని అన్నారు. నిరంతరం కార్మికుల హక్కుల కోసం భవన నిర్మాణ కార్మిక సంఘం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, శ్రీనివాస్, రామారావు, భాస్కర్‌రావు, నాగబాబు తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న భవన నిర్మాణ సంఘం నాయకులు, వంశీప్రసాద్‌గౌడ్

నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాక



బాలానగర్‌లో కార్యకర్తల మాట్లాడుతున్న బండి రమేష్

కూకట్‌పల్లి/మూసాపేట: పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం సాయంత్రం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూకట్‌పల్లి నియోజకవర్గానికి రానున్నారు. ఈ నేపథ్యంలో సభ ఏర్పాట్లు, జయప్రదం చేయటంపై మంగళవారం బాలానగర్ పార్టీ కార్యాలయంలో కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేష్ నాయకులతో సమావేశం అయ్యారు. సీఎం ప్రచార సభను పర్యటనను జయప్రదం చేయాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బుధవారం సాయంత్రం 5 గంటలకు మూసాపేట నల్లపోచమ్మ ఆలయం వద్దకు చేరకుంటారని పేర్కొన్నారు. అక్కడి నుంచి మున్సిపల్ కార్యాలయం దగ్గరలోని చిత్తారమ్మ ఆలయం వరకు రోడ్ షో నిర్వహిస్తారు. అనంతరం అక్కడ రేవంత్ కార్నర్ మీటింగ్‌లో ప్రసంగిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కో–ఆర్డినేటర్ వినయ్ రెడ్డి, నాయకులు సత్యం శ్రీరంగం, నాగిరెడ్డి, వేణు, లక్ష్మయ్య, డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్‌పుత్, కుక్కల రమేష్, మధుగౌడ్, సతీష్‌గౌడ్, మేకల రమేష్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

'కాంగ్రెస్ చేసేదే చెబుతుంది... చెప్పిందే చేస్తుంది'

కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్



ఏవీబీపురంలో కాంగ్రెస్‌లో చేరిన వారితో బండి రమేష్, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు

కూకట్‌పల్లి: పదేళ్ల ముఖ్యమంత్రిగా చేసిన కేసీఆర్ పోతూ పోతూ తెలంగాణ నెత్తిన రూ.7లక్షల కోట్లు అప్పు పెట్టి పోయారని... కేసీఆర్ చేసిన తప్పులను సీఎంగా రేవంత్‌రెడ్డి సరిచేస్తున్నారని కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్ అన్నారు. తెలంగాణలో 26 కులాలను రేవంత్ రెడ్డి మళ్లీ బీసీల్లో కలిపేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో స్థానిక నాయకులతో కలిసి కూకట్‌పల్లి నియోజకవర్గంలో ప్రచారం చేశారు. కూకట్‌పల్లి డివిజన్ ఏవీబీ పురంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

◆ 'కాంగ్రెస్ చేసేదే చెబుతుంది... చెప్పిందే చేస్తుంది'అని అన్నారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇస్తామని ఓ పక్క కేసీఆర్ మోసం చేస్తే ప్రతి వ్యక్తికి పదిహేను లక్షలు బ్యాంకులో వేస్తామని బీజేపీ మోసం చేసిందని ఆయన విమర్శించారు. ఏవీబీపురంలో ఇతర పార్టీల నుంచి కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరందరికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అంతకు ముందు ఇక్కడ ఉన్న దివంగత నాయకులు పీజేఆర్, సుదర్శన్‌రావు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, నాగిరెడ్డి, సుదర్శన్, రవి తదితరులు పాల్గొన్నారు.

రంజిత్‌రెడ్డి గెలుపు తథ్యం

ఆల్విన్‌కాలనీ: కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు.. సీఎం రేవంత్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి వి.జగదీశ్వర్‌గౌడ్, ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి తనయుడు ఆర్యన్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆస్‌బెస్టాస్‌కాలనీ బిర్లా కల్యాణ మండపంలో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాపిరెడ్డినగర్, హనుమాన్ నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు చంద్రారెడ్డి, విఠల్, ఎండ. మెహ్రాజ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జగదీశ్వర్‌గౌడ్ వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చేవెళ్లలో కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్‌రెడ్డి గెలుపు తథ్యమన్నారు. పార్టీలో చేరిన వారిలో రామకృష్ణారెడ్డి,నర్సింహులు ముదిరాజ్, కేవీ రాజు, కిరణ్, వెంకటేష్‌గౌడ్, కనకారెడ్డి, సంపత్‌రెడ్డి, చంద్రయ్య, మల్లేష్, విజయ్, శ్రీకాంత్‌రెడ్డి, రాజిరెడ్డి పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో శతఅష్టోత్తర కలశాభిషేకం



పూజలో పాల్గొన్న శ్రీదుర్గాప్రసాద్ స్వామి తదితరులు

మోతీనగర్: సనాతన ధర్మాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి హిందువుపై ఉందని అఖిల భారత శ్రీ హనుమాన్ దీక్ష పీఠం పీఠాధిపతి శ్రీదుర్గా ప్రసాద్‌స్వామి పేర్కొన్నారు. మంగళవారం కబీర్‌నగర్‌లోని శ్రీశివరామాంజనేయ దేవాలయంలో శత అష్టోత్తర కలశాభిషేకం ఆయన ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఆంజనేయస్వామిని నిత్యం పూజించినట్లయితే ధైర్యం, శాంతితో పాటు కోరిన కోరికలు నెరవేరుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రమేష్ అయ్యంగార్, గోపిశెట్టి రాఘవేందర్, కె. ఆనంద్‌రెడ్డి, మౌనిక, కమలాకర్ యాదవ్, బి.సత్యనారాయణగౌడ్, సుధాకర్‌రెడ్డి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రాగిడి లక్ష్మారెడ్డికి అత్యధిక మెజార్టీ ఇస్తాం



కేపీహెచ్‌బీ డివిజన్‌లో కార్పొరేటర్ ప్రచారం



ప్రచారంలో ఇస్త్రీ చేస్తున్న మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్

కూకట్‌పల్లి: మల్కాజ్‌గిరి లోక్‌సభ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపే లక్ష్యంగా కేపీహెచ్‌బీ డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు మంగళవారం డివిజన్‌లోని శిల్పా ఎవెన్యూ, బుద్ధా హోమ్స్, విశ్వంభరా ఎన్‌క్లేవ్ వరకు ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ హయాంలో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో కేపీహెచ్‌బీ డివిజన్‌ను ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దుకున్నామని అన్నారు. ఫ్లై ఓవర్లు, పార్కులు, ఇండోర్ స్టేడియాలు నిర్మించుకున్నామని తెలిపారు. అందుకు కృతజ్ఞతగా బీఆర్ఎస్ అభ్యర్థికి అత్యధిక మెజార్టీ ఇస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, నాయకులు సాయిబాబా చౌదరి, రాజేష్, పాతూరి గోపి, వెంకట్‌రెడ్డి, కట్టా నరసింగరావు తదితరులు పాల్గొన్నారు.

రాగిడి లక్ష్మారెడ్డికే గెలుపే లక్ష్యం

మూసాపేట: మల్కాజ్‌గిరి లోక్‌సభ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి గెలుపే లక్ష్యంగా ప్రచారం చేస్తున్నామని బాలాజీనగర్ కార్పొరేటర్ శిరీష బాబూరావు అన్నారు. మంగళవారం ఆమె డివిజన్ పరిధిలోని ఎల్ఐజీ, ఎంఐజీ కాలనీల్లో ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బాబూరావు, డివిజన్ అధ్యక్షులు ప్రభాకర్‌గౌడ్, కార్యదర్శి వెంకటేష్ చౌదరి, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు అనితా శ్రీపాద, డివిజన్ మహిళా అధ్యక్షురాలు అరుణాశెట్టి, వెంకట్రావు, సుభాష్‌గౌడ్, రవీందర్ రెడ్డి, జస్వంత్, ఆరోగ్యరెడ్డి పాల్గొన్నారు.

లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

మూసాపేట: మూసాపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్ మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మల్కాజ్‌గిరి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తుకారాం, విష్ణు, వెంకటస్వామి, ఈశ్వర్, జైరాజ్, అరుణ్, రాము, అర్జున్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న రవిగౌడ్

మోతీనగర్: ఉచిత వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దూలర్ రవిగౌడ్ కోరారు. హేమావతినగర్‌లో నీలిమ ఆస్పత్రి యాజమాన్యం మంగళవారం ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నవీన్‌చంద్ర, అనుపమ, సంతోష్, శ్రీతేజ వైద్యుల పర్యవేక్షణలో స్థానికులకు వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మోసిన్, ఎర్ర కృష్ణ, కుమార్, మొహమ్మద్, ఖాజా పాషా తదితరులు పాల్గొన్నారు.